**సాంఘికశాస్త్ర స్వభావంలో ముఖ్యంగా అడిగే ప్రశ్నలు**

1. సాంఘిక శాస్త్రం ఆవిర్భావం గురించి
2. సాంఘిక అధ్యయనాల నిర్వచనాలు గురించి అందులో J.M. ఫారేస్టర్, మఫట్, సెకండరీ విద్యా కమిషన్, కొఠారి కమిషన్, జేమ్స్ హమ్మింగ్స్ లు చెప్పినవి
3. సాంఘిక శాస్త్రానికి సామాజిక శాస్త్రానికి మధ్య ఉన్న బేధాలు
4. పాఠ్య విషయ పరిపుష్టి నుండి కొన్ని సమకాలీన అంశాలు ఎక్కువగా అడుగుతూ ఉంటారు

# సాంఘికశాస్త్ర స్వభావం-పరిధి-లక్షణాలు

❖ సాంఘిక అధ్యయనాల ప్రధాన ఉద్దేశ్యం : **1. మానవ సంబంధాలను మెరుగుపరచడం**
**2. విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చదిద్దడం**

❖ మానవుడు సమాజ సభ్యునిగా ఇతరులతో సత్సంబంధాలు పెంపొందించుకొనుటకు కావలసిన సాంఘిక విలువలు, వైఖరులు అలవరచుకొని, దేశ సాంస్కృతిక వారసత్వమును తెలుసుకొని సమాజ పరిస్థితికి అనుగుణంగా దానిని ఉపయోగించుకునేలా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే విషయమే "సాంఘిక శాస్త్రం"

❖ సాంఘిక అధ్యయనాలు విద్యా ప్రణాళికలో అమలు చేసిన తొలి దేశం – **అమెరికా**

## అమెరికాలో సాంఘిక అధ్యయనాలు

❖ సాంఘిక శాస్త్రము అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఉద్భవించింది.

❖ క్రీ.శ. **1905**వ సం॥లో సాంఘిక శాస్త్రం అనే పదం ఉద్భవించింది.
విద్యావ్యవస్థలో సాంఘిక అధ్యయనాలు ఉద్భవించడానికి కారణమైన వాదం – **వ్యవహారిక సత్తావాదం**

❖ **1914**లో జాతీయ విద్యా ప్రణాళిక పునర్వ్యవస్థీకరణ కమిటి ఏర్పడింది.

❖ ఈ కమిటీ సాంఘికశాస్త్రం అనే పదాన్ని తొలి సారిగా 1916లో ఉపయోగించింది.

❖ క్రీ.శ. **1916-17** మధ్యకాలంలో అమెరికాలోని **చికాగో** నగరంలో "సాంఘిక శాస్త్ర నిపుణుల సదస్సు" నిర్వహించబడి, పాఠశాల బోధనలో వివిధ తరగతులకు సాంఘికశాస్త్రాన్ని బోధించాలని, పాఠ్యాంశాల రూపకల్పన చేయాలనే ఉద్దేశ్యంతో ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకోబడింది.

❖ 1916 **చికాగో** సమావేశం ఆధారంగా **1916-17** విద్యా సం. నుండి సాంఘిక అధ్యయనాలు ప్రారంభమయ్యాయి.

## భారతదేశంలో సాంఘిక అధ్యయనాలు

- ❖ భారత్‌లో సాంఘిక అధ్యయనాల ప్రస్తావన చేసిన తొలి వ్యక్తి – **మహాత్మాగాంధీ** (1937లో బేసిక్ విద్యావిధానం ప్రతిపాదన సంధర్భంగా)
- ❖ సాంఘిక అధ్యయనాలు విద్యా ప్రణాళికలో తప్పనిసరిగా ప్రవేశపెట్టాలి అని సూచించినది
  **– లక్ష్మణస్వామి మొదలియార్ కమీషన్ : 1952–53**
- ❖ 1986 కు ముందు ప్రాథమిక పాఠశాలల్లో సెకండరీ విద్యా సంఘం 1952 సిఫారసుల మేరకు భాషేతర అంశాలు బోధించడానికి అనగా సామాన్యశాస్త్ర, సాంఘిక శాస్త్ర విద్యాప్రణాళికలు ఏర్పాటు చేయడం జరిగింది.
- ❖ కొఠారి కమీషన్ (1964) కూడా పాఠశాలలో విజ్ఞానశాస్త్రము, సాంఘికశాస్త్రము తప్పనిసరిగా బోధించవలెనని సూచించడం జరిగింది.
- ❖ భారత్‌లో సాంఘిక అధ్యయనాలు ప్రారంభమయిన సం॥ –1952– 53
- ❖ ప్రాథమిక స్థాయిలో పరిసరాల విజ్ఞానం మాధ్యమిక స్థాయిలో సాంఘిక శాస్త్రం అధ్యయన స్థాయిలో సామాజిక శాస్త్రం ప్రవేశపెట్టాలి అని సూచించినది **– కొఠారీ కమీషన్ (1964–66)**
- ❖ విద్యార్థులు ప్రకృతి పరిసరాలను తెలుసుకోవడం. వీటికి సంబంధించిన విషయాలను పటిష్ట పరచాలని సూచించింది. ఆట, పాటల, ద్వారా భౌతిక ఆరోగ్యాన్ని, శారీరక ధారుఢ్యము పెంచడం, జట్టు భావనలను పెంపొందించడం చేయాలని సూచించింది. **– ఈశ్వరీ భాయి పటేల్ కమిటీ**
- ❖ ప్రాథమికోన్నత స్థాయిలో పౌరనీతి శాస్త్రానికి బదులుగా రాజనీతి శాస్త్రాన్ని ఏర్పాటు చేయాలి అని చెప్పినది **– N.C.F**
- ❖ 8, 9, 10 తరగతులలో – నిమ్న దళిత వర్గాల అభ్యున్నతి, ఆర్థిక, సాంఘిక సవాళ్ళకు సంబంధించిన అంశాలు ప్రవేశపెట్టాలి.
- ❖ ఇది వరకు ప్రాథమిక పాఠశాల స్థాయిలో పరిసరాల సంబంధిత విజ్ఞానం సాంఘికశాస్త్రం, సామాన్యశాస్త్రాలుగా బోధించబడేవి. కాని **1986 విద్యావిధానంలో** పరిసరాల విజ్ఞాన ప్రాధాన్యతను పెంచడం కొరకు ప్రాథమిక స్థాయిలో సాంఘికశాస్త్రాన్ని **పరిసరాల విజ్ఞానం-1** అని సామాన్యశాస్త్రాన్ని **పరిసరాల విజ్ఞానం-2** గా మార్చడం జరిగింది.
- ❖ దీనికి అనుగుణంగా జాతీయవిద్యా పరిశోధన శిక్షణ సంస్థ (N.C.E.R.T) 1 నుండి 10వ తరగతి వరకు విద్యాప్రణాళికను రూపొందించడం జరిగింది.
- ❖ 1, 2 తరగతులకు పరిసరాల విజ్ఞానంను ప్రవేశపెట్టి, పాఠ్యపుస్తకాలకు బదులు, ఉపాధ్యాయ కరదీపికలు తయారు చేయాలని నిర్ణయించడం జరిగింది.
- ❖ 3 నుండి 5 తరగతుల వరకు పరిసరాల విజ్ఞానం-1, పరిసరాల విజ్ఞానం-2 విద్యాప్రణాళికను తయారుచేయడం జరిగింది.

## N.C.F- 05 సూచనలు

- ❖ పరిసరాల విజ్ఞానంలో ఒకటి, రెండు విభాగాలు లేకుండా సమైక్యంగా చదవాలని నిర్దేశించడం జరిగింది.
- ❖ మనం – మన పరిసరాలుగా (S.C.E.R.T) వారు పాఠ్యపుస్తకాలను తయారుచేయడం జరిగింది
- ❖ అదివరకు అనుసరిస్తున్న బోధనా పద్ధతులు, బోధనాభ్యసన సామగ్రి కంటే భిన్నమైనవి, వినూత్నమైనవి, ఉపయోగించవలెనని గుర్తించడం.
- ❖ జ్ఞానాన్ని వివిధ సబ్జెక్టుల రూపంలో విడగొట్టకుండా ఏకీకృతంగా బోధించడం
- ❖ జ్ఞానాన్ని పుస్తకాలకే పరిమితం కాకుండా, బయటి ప్రపంచం నుండి కూడా పొందడం.
- ❖ ఈ పాఠ్యప్రణాళికను ఒకటవ తరగతిలో **మూడు** దశలుగా
- ❖ రెండవ తరగతిలో **రెండు** దశలుగా ప్రవేశపెట్టడం జరుగుతుంది.

**బోధన కూడా వైవిధ్యముగా సాగుతుంది. అవి :**

1. స్వయం శోధన ఉపగమం (Self Discovery approach)
2. చేయడం ద్వారా నేర్చుకోవడం, అనుభవాన్ని పొందడం (Learning by doing and experiencing)
3. తెలిసినవాటిని చేయడం ద్వారా తెలియని వాటిని నేర్చుకోవడం (Working from the farniliartor farnilar)
4. ప్రాథమిక జ్ఞానాన్ని ఒక క్రమ పద్ధతిలోకి తీసుకురావడం. (Sequencing of basic knowledge structure)

## 3, 4, 5 తరగతుల విద్యా ప్రణాళిక

❖ ఈ విద్యా ప్రణాళిక కూడా **సబ్జెక్టులలో** విషయానికి బదులుగా **నైపుణ్యాల** రూపంలో ఇవ్వడం జరిగింది. అవి :

1) సమగ్ర అవగాహన
2) వ్యక్తీకరించడం, నమోదు చేయడం
3) పరిశీలన
4) సమస్యాపరిష్కారం, సమస్యా విశ్లేషణ
5) ప్రాదేశిక నైపుణ్యాలు
6) సృజనాత్మకత
7) గణిత నైపుణ్యాలు
8) సాంఘిక నైపుణ్యాలు
9) చేతి సంబంధ నైపుణ్యాలు

**సాంఘిక శాస్త్రమును మూల విద్యా ప్రణాళికలో చేర్చుటకు గల కారణములను క్రింది విధంగా చెప్పవచ్చు :**

## (1) మనో విజ్ఞాన శాస్త్ర కారణములు

❖ మానవుడు భౌతిక మరియు సామాజిక పరిసరములతో తమకు "సంబంధములను తెలుసుకొనుటకు సాంఘికశాస్త్రం ఉపయోగపడుతుంది.

❖ ఎందుకంటే ఇది సమగ్రమైనది కావటం సామాజిక జిజ్ఞాస, సత్యసంధత, విధేయత, సహనము. సహకారం, మొదలైన నైపుణ్యాలను మనోభావాలను సాంఘం శాస్త్రాధ్యయనం మాత్రమే కలిగించును.

## (2) సాంఘిక కారణములు

❖ మానవునికి సామాజిక స్పృహ ఉండాలి సమకాలిన సమస్యలను సాధించగల నైపుణ్యములను కలిగించి సమర్థత గల పౌరునిగా శిక్షణ నిస్తుంది.

## (3) లౌకిక కారణాలు

❖ వ్యక్తి గౌరవముగా జీవిస్తూ తన హక్కులను కాపాడుకుంటూ సామాజిక పురోగమనానికి కొంత త్యాగం చేస్తుండాలి.

**1.3 ఎలిమెంటరీ స్థాయిలో పాఠశాల విద్యా ప్రణాళికలో సాంఘిక శాస్త్ర ఉద్దేశ్యము ప్రాధాన్యత :**

1. పరిసరాలతో విద్యార్థులకు పరిచయాన్ని, సాంఘిక ఆర్థిక సంస్థల పట్ల అవగాహనను, సాంస్కృతిక వారసత్వ అభినందనను, సామాజిక అర్హతకు, వివేచనగల ప్రజాస్వామ్య పౌరసత్వం నిర్మాణాన్ని, సాంఘిక భౌతిక పరిసరాలను అర్థం చేసుకోవడానికి తగిన జ్ఞానం అవగాహన, సామర్థ్యం అభిరుచులను, ఆర్థిక, సాంఘిక, రాజకీయ విలువల అవగాహనను, సంపూర్ణ మూర్తిత్వాన్ని, కాలాన్ని సద్వినియోగం చేసుకొనుటకు, అంతర్జాతీయ అవగాహనను పెంపొందించుటకు, సామాజిక నేపథ్యంలో కారణాలు చెప్పటం కారణాలను అన్వేషించే నైపుణ్యాలను పెంపొందిచటం.
2. స్థల, కాల సంబంధాలను విభిన్న మానవ అనుభవాలను అర్థం చేసుకోగలడం
3. సామాజిక ప్రపంచాన్ని పలుకోణాలలో చూసి అర్థం చేసుకోవటం.
4. ముద్రిత అంశం డేటా, చిత్రాలు, మొదలగు వాటిని అర్థం చేసుకొని విశ్లేషించే నైపుణ్యాలను పెంపొందించటం.
5. సామాజిక రాజకీయ విలువలను అభివృద్ధి పర్చడం.

## సామాజిక శాస్త్రాలు - నిరుపయోగమైన అపోహలు

❖ పాఠ్య కేంద్రిత సమాచారాన్నే సాంఘిక శాస్త్రాలు సరఫరా చేస్తాయి.

❖ సాంఘిక శాస్త్రాలను అధ్యయనం చేసిన వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉండవు.

❖ సామాజిక శాస్త్రాల ద్వారా శాస్త్రీయ అన్వేషణకు వీలుకాదు

❖ సాంఘిక శాస్త్ర బోధనా విలువలను తెలుసుకునే ముందు ఆశయాలను తెలుసుకోవడం అవసరం.

## ఆంధ్రప్రదేశ్ విద్యాప్రణాళిక చట్రం 2011

❖ విద్యార్థిలో పరిసరాల అధ్యయనం ఒక మంచి పరిశీలకునిగా అన్వేషకునిగా ఉంచాలని అభిప్రాయపడుతున్నది. పాఠశాలల్లో అభ్యసనాభివృద్ధి కార్యక్రమం (CLAP & LEP) ద్వారా పరిసరాల పట్ల అవగాహన, విద్యార్థులకు వివిధ కమిటీల రూపకల్పన - సేవా భావనను ప్రోత్సహిస్తున్నారు.

❖ 1, 2 తరగతులకు "ఉపాధ్యాయ కరదీపిక 'Teacher's Hand Book' ఆధారంగా వారి స్థాయికి తగిన రీతిలో రూపకల్పన చేసి బోధించడం.

❖ 3 నుండి 5 తరగతులకు సాంఘిక శాస్త్రానికి సంబంధించిన విషయాలను తక్కువ స్థాయిలో కుదింపుచేసి, అవగాహనను కల్పిస్తున్నారు.

## పరిసరాల విజ్ఞానము - నిర్వచనాలు

❖ పరిసరాల అధ్యయనాన్ని 1986 జాతీయవిద్యావిధానం ద్వారా పాఠశాలల్లో ఒక బోధనా సబ్జెక్టుగా చేర్చడం జరిగిఁది.

❖ "సహజ మానవ నిర్మిత పరిసరాలతో మనిషికి ఉండే సంబంధాలతో వ్యవహరించే విద్యా ప్రక్రియే పర్యావరణ విద్య, మొత్తం మానవ పరిసరాలకు జనాభా, కాలుష్య, వనరుల కేటాయింపు, వాటి క్షీణత, పరిరక్షణ, రవాణా, సాంకేతికత మరియు పట్టణ, గ్రామీణ ప్రణాళిక మొదలైన వాటికి గల సంబంధం ఇందులో చేరి ఉంటుంది.

**–అమెరికా సంయుక్త రాష్ట్రాల పర్యావరణ విద్యాహక్కుల చట్టం 1970**

❖ "స్థానిక చరిత్ర, జీవులు, పరిసరాలకు మధ్యగల సంబంధాన్ని తెలిపే (ఎకాలజీ) మరియు కాలుష్యం వంటి సబ్జెక్టుల ద్వారా

❖ "పర్యావరణం అవగాహన చేసుకోవడానికి, ప్రోత్సహించే విద్యా ప్రణాళికే పరిసరాల విజ్ఞానం" – **అంతర్జాతీయ విద్యా నిఘంటువు**

❖ అనేక అవసరాలకు తన ఆదారపడ్డ ప్రకృతిని ఆధునిక మానవుడు వేగంగా నాశనం చేస్తున్నాడు – **గోల్డ్ స్మిత్**

❖ 'గ్రామీణ సమాజం అంటే అతితక్కువ భౌగోళిక ప్రదేశంలోఒకే రకమైన జీవన విధానాన్ని కలిగి నివసించే సమూహం"

**–అమర్త్యసేన్**

❖ "ప్రజ్ఞాపూరితమై ఏ చర్చలోనైనా పాల్గొనాలన్నా ప్రపంచ పట జ్ఞానం అవసరం" అని తెలిపినవారు – **రుడ్యార్డ్ కిప్లింగ్**

❖ సామాన్య, సాంఘిక శాస్త్రాలను విద్యాప్రణాళికలో ప్రవేశపెట్టడానికి కారణం – **మొదలియార్ కమిటీ సూచన**

❖ "రాజకీయ, ఆర్థిక, తాత్విక మరియు సాంకేతికత వంటి సంక్లిష్ట సమస్యలతో కూడి ఉండే పర్యావరణం గురించి స్పష్టంగా

❖ "ఆలోచించగల సామర్థ్యం, విలువలు, తీర్పుల గురించిన బోధనయే పరిసరాల విజ్ఞానం"

**– ఎడ్యుకేషన్ మరియు ఎన్విరాన్‌మెంట్ అమెరికా కాన్ఫరెన్స్ 1971**

❖ "ఈ ప్రపంచంలో అంతా ఒకరిపై మరొకరు ఆధారపడి పరస్పర సహకారంతో జీవించవలసి ఉన్నదనే సత్యాన్నిగ్రహించగలిగితే మనం ఉదాత్తమైన ఉత్కృష్టమయిన పర్యావరణాన్ని నిర్మించుకోగలం పరిసరాలే లేకుండా మనిషి జీవితాన్ని ఊహించలేము,

**– బుద్ధదాస బిక్షు**

❖ సజీవ జీవితాన్ని, స్వభావాన్ని, ప్రవర్తనను, వృద్ధిని, వికాశాన్ని , పరిణితిని ప్రభావితం చేసే అన్ని బాహ్య శక్తులను, ప్రభావాలను వివరించేదే పరిసరాలు విజ్ఞానం – **డగ్లస్ హలేండ్**

❖ ఒక వస్తువును తక్షణమే ఆవిరించి ఉండే దానిపై ప్రత్యక్ష అనుభవాన్ని కలిగించే ఏదైనా పర్యావరణమే పరిసరాలు – **గిస్ బర్ట్**

❖ పిండోత్పత్తి నుంచి మరణం వరకు కొనసాగే ఉత్ప్రేరకమే పరిసరాలు – **బోరింగ్ లాంగ్ ఫీల్డ్, వెల్డ్**

❖ పర్యావరణ పరిరక్షణ ఆశయాలను అమలు పరచే ఒక విధానమే పరిసరాల విజ్ఞానం – **యూనెస్కో జాతీయ కమీటి**

## సామాజిక, సాంఘిక శాస్త్రాల మధ్య భేధాలు

| సామాజిక శాస్త్రం | సాంఘిక శాస్త్రం |
|---|---|
| ❍ ఇది కళాశాల స్థాయికి చెందినది | ❍ పాఠశాల స్థాయికి చెందినది. |
| ❍ వయోజనులకు ఉద్దేశించినది | ❍ విద్యార్థులకు ఉద్దేశించినది. |
| ❍ సమాజ కేంద్రంగా ఉంటుంది | ❍ విద్యార్థి కేంద్రంగా ఉంటుంది |
| ❍ సిద్ధాంత పరమైనది | ❍ ఆచరణ పరమైనది |
| ❍ సైద్ధాంతిక భావనలను కలిగి ఉంటుంది. | ❍ ప్రయోగ పూర్వక భావనలు కలిగి ఉంటుంది |
| ❍ తరగతి బట్టి మారును | ❍ తరగతిని బట్టి మారదు |
| ❍ మానవ సంబంధాలను అధ్యయనం చేస్తుంది. | ❍ మానవ సంబంధాలను గూర్చిన జ్ఞానాన్ని అధ్యయనం చేస్తుంది. |

## సాంఘిక అధ్యయనాలు-నిర్వచనాలు

- "మానవ సమాజ అభ్యున్నతికి, తోటి మానవుల సమాఖ్యలో కలిసి జీవించే విధానాన్ని, తన అభ్యున్నతికి సంబంధించిన ప్రత్యక్ష, పరోక్ష అంశాల పట్ల అవగాహనను పెంపొందించే శాస్త్రం"
  **– అమెరికా జాతీయ విద్యా ప్రణాళిక పునర్వ్యవస్థీకరణ కమిటీ**
- "సామాజిక శాస్త్రాలు భౌతిక వస్తువులు నక్షత్రాలు, రాళ్ళు, కట్టెల కంటె ప్రత్యేకించి మానవ విషయాలకు సంబంధించినది"
  **– చార్లెస్ బయర్డు**
- "ఒక వ్యక్తి ఒక శాస్త్రంలో ఉదా. గణితం/రసాయన శాస్త్రంలో మంచిదిట్టగా రూపొందగలడేమోగాని, అతనికి తన తోటీ వ్యక్తుల పట్ల ఒక సరయిన అవగాహన, దృక్పథం లేకపోతే అతను ఆ సమాజంలో మనుగడ కొనసాగించడం కష్టం"**– మఫట్**
- "మానవ సంఘమను అభివృద్ధిచేసి, తీర్చిదిద్దగలగిన, ప్రత్యక్ష సంబంధము కలిగిన విషయములు, సాంఘిక వర్గములోని ఒక మానవుని నిర్మాణాత్మకమైన పాత్రను పోషిస్తుంది" **– అమెరికా సంయుక్త రాష్ట్రాల జాతీయ విద్యాసంస్థ విక్టోరియా విద్యాబోర్డు**
- 'చారిత్రక, భౌగోళిక, సాంఘిక విషయముల సంబంధ అంతర్ సంబంధముల అధ్యయనమే సాంఘిక శాస్త్రం.
  **– జేమ్స్ హేమ్మింగ్స్**
- "సాంఘిక శాస్త్రం అనగా సమాజము యొక్క అధ్యయనము, ఆ సంఘము రూపొందించిన విధము, సంఘంలో విద్యార్థుల బాధ్యతాయుత ప్రవర్తనను తెలియజేయుట దీని ముఖ్య లక్షణము. **– జె.ఎం. ఫారెస్టర్**
- "విద్యార్థి అతని పరిసరములలోగల సంస్థలతోను, వ్యక్తులతోను సృజనాత్మకమైన స్నేహపూరితమైన కార్యక్రమాలలో ఏర్పరచుకొనే సంబంధ బాంధవ్యములను సాంఘిక శాస్త్రం అధ్యయనం చేస్తుంది." **– ఇ.వి వెస్లీ**
- "సాంఘిక అధ్యయనం మనిషికి మరియు అతని సాంఘిక భౌతిక పర్యావరణాల మధ్య జరిగే చర్య, ప్రతిచర్యలకు సంబంధించినది. ఇది మానవ సంబంధాలను గూర్చి చర్చిస్తుంది.. ప్రజాస్వామిక పౌరసత్వ అభివృద్దే సాంఘిక అధ్యయనం యొక్క ముఖ్య లక్షణం." **– జాన్. వి. మైకెల్స్**
- "భారతీయ విద్యావిధానంలో సాంఘిక శాస్త్రం అనే పదం నూతనమైంది. దీని భావమేమంటే, భూగోళం, చరిత్ర, పౌరనీతి, అర్థశాస్త్రం మొదలైన వాటిలో కలిసిన సాంప్రదాయిక భూమికను పూర్తిచేస్తుంది.ఒక వేళ వేరువేరుగా బోధించినట్లయితే, అసంగతమైన చిత్తు సమాచారాన్ని మాత్రమే అందజేస్తుంది గాని సాంఘిక సమస్యలు ఎలాంటి అంతర్ దృష్టిని మాత్రం కలిగించవు. వాటి విద్యావిషయక ప్రాముఖ్యాన్ని కోల్పోతుంది.**–సెకండరీ విద్యా సంఘం (లక్ష్మణస్వామి మొదలియార్ కమిటీ)**
- విద్యార్థి అవగాహనా స్థాయిని పెంపొందించడంలో కుటుంబం, ఇరుగుపొరుగు, జిల్లా, రాష్ట్రం, దేశం, అందర్జాతీయ స్థాయి వరకు విషయ జ్ఞానం, అవగాహన వినియోగం, నైపుణ్యం, సోదరతత్వం మొదలైన అంశాలపట్ల అభిరుచి పెంపొందించుకోవడానికి అవకాశం ఉంది. విద్యార్థులలో నాది, మాది, మనందరిది అనే స్థాయికి ఎదగడానికి తోడ్పడుతుంది."
  **– కొఠారీ కమీషన్**
- "విద్యార్థులలో కీలకాంశాల పట్ల చైతన్యం తీసుకురావడమే సాంఘికాధ్యయనం" గా చెప్పవచ్చు. **– N.P.E 86**
  పరిసరాల విజ్ఞానశాస్త్రం - I & II లను ప్రాథమిక స్థాయిలో 1, 2 తరగతులకు ఉపాధ్యాయ కరదీపికలు ఆధారంగా III, IV, V తరగతులకు పాఠ్యాంశాలను వాచకం రూపొందించి బోధించాలి **– ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ**
- "సహజంగా విద్యార్థులలో దాగి ఉన్న అంతర్గత శక్తులను బయటికి తీయడానికి, వారివారి సామర్థ్యాల ఆధారంగా విద్యాబోధన జరగాలి **– ఆర్. హెచ్.దావే**
- బోధన కోసం సూక్ష్మం చేసిన సామాజిక శాస్త్రాలే సాంఘిక అధ్యయనాలు **– వెస్లీ, రాన్స్కీ**
- సాంఘిక శాస్త్రం పరిధి చాలా విస్తృతమైనది **– నికోలస్ రైట్**
- SUPW లేదా సాంఘీకోపయోగ ఉత్పాదక కృత్యాలను ఉపయోగించాలి. అవగాహన పరచాలి
  **– ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ**
- మాధ్యమిక పాఠశాలల్లో సాంఘిక అధ్యయనాలు అనే పుస్తక రచయితలు **– బైనింగ్ & బైనింగ్**
- "పాఠశాల అనేది సూక్ష్మ రూపంలో ఉన్న భారతదేశం" **– మహాత్మా గాంధీ**

పరిసరాలలోని రకాలను **L. L. బెర్నార్డ్** క్రింది విధంగా తెలిపారు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| **పరిసరాలు** | → | భౌతిక : | 1. వాతావరణ | 2. జలావరణ | 3. భూ ఆవరణం |
| | → | జీవ : | 1. మొక్కలు | 2. జంతువులు | 3. సూక్ష్మజీవులు |
| | → | సాంఘిక సాంస్కృతిక : | 1. సమాజం | 2. ఆర్థికం | 3. రాజకీయ |

## సాంఘిక అధ్యయనాలు-పరిధి

- ❖ చాలా విస్తృతమైంది. **– నికోలస్ రైట్**

  కుటుంబ స్థాయి నుండి – అంతర్జాతీయ స్థాయి అవగాహన కలిగిస్తుంది.
- ❖ సాంఘిక అధ్యయనాలలో 3 నియమాలు ఉంటాయి అని పేర్కొన్నది **– ఆర్.సి శర్మ**

  1. పరిసరాల గూర్చి అధ్యయనాలు చేయడం
  2. పరిసరాల ద్వారా/ నుండి అభ్యసించడం
  3. పరిసరాల కోసం అభ్యసించడం – పరిపోషిత వికాస అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ ఇందులో భాగంగా ఉంటాయి

## పరిపోషిత వికాస అభివృద్ధి/ సుస్థిర అభివృద్ధి

- ❖ మన సాంస్కృతిక వారసత్వ సంపదలను పదిలంగా కాపాడి రాబోయే తరాల వారికి అందివాల్సిన బాధ్యత మన అందరిపైన ఉంది. దీనినే "పరిపోషిత వికాసాభివృద్ధి అని చెప్పవచ్చు.
- ❖ పర్యావరణ విద్యయొక్క ఉద్దేశ్యాలు, లక్ష్యాలు పేర్కొన్నది **- Unesco 1971**
- ❖ 1977లో జార్జియా రాజదాని తిబిలిసిలో జరిగిన UNEP సమావేశంలో కూడా లక్షణాలు పేర్కొన్నారు

## సాంఘిక శాస్త్ర - విభాగాలు

**1. Geography** → Geo + graphia (Greek )

Geo ↓ భూమి

graphia ↓ వర్ణన / అధ్యయనం

- ❖ పితామహుడు **– హెకాటియస్**

## భూగోళ శాస్త్ర బోధన లక్ష్యాలు

- ❖ భూగోళశాస్త్రం ప్రకృతి పరిసరాలు సాంఘీక, ఆర్థిక పరిస్థితుల మధ్య గల సంబంధాన్ని తెలుపుతుంది.
- ❖ మానవుడు జీవించు విధానం, సాగు చేయు భూములలోని రకాలు, శీతోష్ణస్థితి, సహజ సంపద మానవుని ఆర్థిక మరియు సాంకేతికాభివృద్ధిని గూర్చి విశదీకరించుటలో విద్యార్థులకు సహకరిస్తుంది.
- ❖ ఇందులో వనరుల విస్తరణ ఒక ప్రాంతంలోని ప్రజల జీవన స్థితిగతులు, అలవాట్లు, ఆచారాలు ఉంటాయి.

**ఉదా :**

- ❖ మహారాష్ట్రులు గెరిల్లా యుద్ధంలో ఆరితేరడానికి కారణం వారు పశ్చిమ కనుమలలో తమ జీవితాన్ని కొనసాగించుటయే.
- ❖ ఆంగ్లేయులు, ఐరోపా దేశీయులు ప్రపంచమంతా విస్తరించడానికి ఒక ప్రధాన కారణం సముద్ర తీర ప్రాంతాలలో ఉడడమే.
- ❖ ఈ నాడు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందడం వల్ల కొంతమేర భౌగోళిక పరిస్థితుల వల్ల ఏర్పడిన పరిమితులను అధిగమించగలుగుతున్నారు.

  **ఉదా :** ఎడారులుగా ఉన్న అరేబియా ప్రాంతాలు ఈనాడు సంపన్న దేశాలుగా ఉన్నాయి.

**2. History → Historia (Greek )**

↓

హిస్టోరియా అనగా **అన్వేషణ లేక అన్వేషణ ద్వారా అభ్యసనము**

- ❖ పితామహుడు **– హెరిడోటస్**
- ❖ రాజకీయ సాంఘీక ఆర్థిక మత విజ్ఞాన శాస్త్ర సంస్కృతి రంగాలలో మానవుడు సాంధించిన విజయాలను, పరాజయాలను చరిత్ర తెలుపుతుంది.

❖ కాలక్రమేణా వచ్చే మార్పులను అవగాహన పరచటమే కాకుండా ఆ మార్పులు ఏఏ సామాజిక వర్గాలను ఏ విధంగా ప్రభావితం చేస్తాయో ఆ మార్పులను తర్వాత తరాలకు ఎలా అందించబడతాయో తెలుపుతుంది.

❖ **డా॥ రాధాకృష్ణన్** గారు చెప్పినట్లు దేశం యొక్క గత అనుభవాల పరంపరే చరిత్ర.

**ఉదా :**

❖ సింధూ నాగరికత, ఈజిప్టు, మెసపుటోమియా, పర్షియా నాగరికతలు సాంఘిక శాస్త్రం అనగా జీవించి ఉన్న చరిత్ర అనగా మానవ జీవితానికి అవసరమ్యే అంశాలను మాత్రమే చరిత్రలో తెలుసుకుంటాము.

**ఉదా :** యుద్ధం ఎలా జరిగినది? అనే విషయాని కంటే దానివల్ల కలిగిన ఫలితానికే ప్రాధాన్యత నివ్వాలి.

**3. Civics → Civitas (Latin)**
↓
**పురం / నగరం**
Civics పితామహుడు – **అరిస్టాటిల్**

❖ విద్యార్థికి సమర్థుడైన ప్రజాస్వామ్య పౌరుడిగా శిక్షణ ఇచ్చుటకు అవసరమైన పరిజ్ఞానంను రాజనీతి శాస్త్రం అందిస్తుంది.

❖ ప్రపంచ శాంతి కాపాడుటలో వివిధ సంస్థల పాత్ర తెలుసుకొనుటకు.

❖ ప్రజాస్వామ్య జీవన విధానం ఎందుకు అనే విషయాన్ని వివరిస్తుంది.

❖ 2005 జాతీయ ప్రణాళికా చట్రంలో పేర్కొన్న విధంగా 'పౌరశాస్త్రం' అనే పదాన్ని తొలగించి సాంఘిక రాజకీయ శాస్త్రంగా మార్చటం జరిగింది.

**4. Economics → Okio + nomas (Greek)**
↓ ↓
**గృహం నిర్వహణ అధికారం**

❖ పితామహుడు – **ఆడమ్ స్మిత్**

❖ ఉత్పత్తి కారకాల గురించి, కోరికలు, వనరుల మధ్య సమన్వయం గురించి తెలుపుతుంది

❖ మానవుడు తన నిత్యజీవితంలో అనేక రకాలైన వస్తు సముదాయాలను వినియోగిస్తున్నాడు.

❖ ప్రస్తుతం N.C.F. 2005 ప్రకారం సాంఘిక శాస్త్రం అనే విషయాన్ని ప్రత్యేకంగా పేర్కొనబడినప్పటికి, బోధనలో స్థాయిల వారిగా వర్గీకరణ చేసి బోధించాలని సూచిస్తుంది.

❖ **యశ్‌పాల్ కమిటీ** రూపొందించిన సూత్రం ఆధారంగా, మానవతా విలువలు, సాంఘిక విలువలు సూక్ష్మస్థాయిలో బోధించాలన్నారు.
N.C.F. 2005 చివరి అధ్యాయం ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలు, సామర్థ్యాల పెంపు గూర్చి చర్చిస్తుంది.

## NPE సూచించిన 10 మౌలిక/కీలక అంశాలు

1. భారతదేశ స్వాతంత్రోద్యమ చరిత్ర
2. భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలపట్ల అవగాహన
3. రాజ్యాంగం పట్ల అవగాహన
4. ప్రజాస్వామ్యం,సౌభ్రాతృత్వం, సామ్యవాదం పట్ల అవగాహన
5. శాస్త్రీయ దృక్పథాలను పెంపొందించడం
6. మూఢనమ్మకాలు /సాంఘిక అవరోదాలను తొలగించడం
7. పర్యావరణ పరిరక్షణ
8. చిన్న కుటుంబ భావన
9. స్త్రీ, పురుష, సమానత్వం
10. జాతీయ సమైక్యతా భావన

## ఎలిమెంటరీ స్థాయిలో ఉండదగిన ఇతివృత్త అంశాలు

- **భౌగోళిక వైవిధ్యం** – నేల స్వరూపాలు – శీతోష్ణస్థితులు
- పరిపాలన, సామాజిక సంస్థలు
- మతం – సమాజం
- ఉత్పత్తి – వినిమయం – జనావాసాలు
- అసమానతలు, అణగారిన వర్గాలు, సామాజిక ఉద్యమాలు
- సంస్కృతి – సమాచార ప్రసారం

❖ 6 నుండి 8 తరగతులలో **6** ఇతివృత్తాల ఆధారంగా పాఠాల రూపకల్పన జరిగింది,

❖ 9, 10 తరగతి పాఠాల రూపకల్పనకు అంశాలు కలిసిపోయి పాఠ్యాంశాలు రూపొందించబడతాయి.